క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి



పసలపూడిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఉండ్రాజవరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పసలపూడి గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. పసలపూడిలో బుధవారం వారు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాసరావులకు రెండు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గెలుపు ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ షాజహన్, సర్పంచ్ కట్టా లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు కట్టా విజయలక్ష్మి, గృహ సారథులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరటి రైతులను ఆదుకోవాలి



దెబ్బతిన్న అరటితోటను చూపిస్తున్న రైతు

చాగల్లు: చాగల్లు మండలంలో మంగళవారం సుడిగాలి వలన అరటి తోటలు మెటివారి, విరిగిపోయాయని జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గారపాటి సుబ్బారావు తెలిపారు. బుధవారం విరిగిన అరటి తోటలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అరటి తోటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు గుత్తుల శ్రీను చెరుకూరు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు అర ఎకరం స్థలం వితరణ



ఎస్సీల శ్మశాన వాటిక స్థలం వినియోగంలోకి వచ్చినట్టు చెబుతున్న ఎంపీపీ తదితరులు

తాళ్లపూడి: పెద్దేవంలో మాజీ సర్పంచ్ కల్లూరి హైమవతి, రామ శాస్త్రుల కుమారుడు వైఎస్సార్ సీపీ నాయకులు కల్లూరి సుబ్రహ్మణ్యం దళితుల శ్మశాన వాటికకు సుమారు రూ.40 లక్షల విలువ చేసే అర ఎకరం భూమి వితరణ చేశారు. గతంలో తన తల్లి సర్పంచ్‌గా పని చేసిన సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలోని దళితుల శ్మశాన వాటికకు బుధవారం స్థలాన్ని ఇవ్వడంతో గ్రామంలోని ఎస్సీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. అదేవిధంగా ప్రధాన సమస్యగా ఉన్న రోడ్డును ఇటీవల ఈ స్థలం వరకూ వేయించారు. నిర్మాణాన్ని గ్రామంలోని ఎస్సీ నాయకులు పార్టీలకు అతీతంగా కోరడంతో ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు చొరవతో సీసీ రోడ్డును కూడా పూర్తి చేశారు. గ్రామానికి కల్లూరి సుబ్రహ్మణ్యం తన తల్లిదండ్రుల పేరు మీద స్థలం అందించడంపై పార్టీలకు అతీతంగా దళితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ స్థలం మంగళవారం నుండే వినియోగం లోకి వచ్చిందని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిర్రా గంగరావు అన్నారు. ఎంపీపీ పోసిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు నరాలశెట్టి వీర వెంకట్రావు, సిర్రా గంగారావు, తీగిరిపల్లి ప్రసాద్, టీడీపీ నాయకుడు తిగిరిపల్లి గోపి స్థల దాత కల్లూరికి ధన్యవాదాలు తెలిపారు.

గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారాలు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ తోటనాగేశ్వరరావు పార్టీ శ్రేణులు

గోపాలపురం: మండలంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రతిగ్రామ వార్డుల్లోనూ అక్కడ స్థానిక నాయకులు గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత, రాజమహేంద్రవరం పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లను గెలిపించాలని రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గుడ్డిగూడెంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట నాగేశ్వరరావు, యూత్ నాయకుడు వంగా రాజు ఆధ్వర్యంలో బుదవారం ఎన్నికల ప్రచారం చేశారు. రేగులగుంటలో రాష్ట్ర అతిరాస కార్పోరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, జగన్నాధపురంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వంగా నారాయణ, చిట్యాలలో ముచ్చికర్లరవి, గోపాలపురంలో శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, కూసం రామమోహన్‌రెడ్డి, ముల్లంగి శ్యామ్‌సుందర్ రెడ్డి, గెల్లా వెంకటశ్రీను,గంగోలులో జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కె వల్లీ, రాజంపాలెం సర్పంచ్ కురుకూరి ధనలక్ష్మి, వుండవల్లి సూర్యచంద్ర ప్రసాద్ మండలంలోని వివిధ గ్రామాలలో వైఎస్సార్ సీపీ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ,బూత్ కమిటి కన్వీనర్లు ఎన్నికల ప్రాచారంలో పాల్గొన్నారు.

జోరుగా ప్రచార హోరు

- గ్రామాల్లో రెపరెపలాడుతున్న వైఎస్సార్ సీపీ జెండా
- ఇంటింటా ముమ్మరంగా ప్రచారం
- బ్రహ్మరథం పడుతున్న జనం
- అభ్యర్థి వనిత విజయానికి పార్టీ శ్రేణుల కృషి



ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనితకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న భర్త డాక్టర్ శ్రీనివాస్



దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

దేవరపల్లి: గ్రామాల్లో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడుతుంది. ఎన్నికల సమయం దగ్గరపడుతున్నందున ప్రచారం ఊపందుకుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం నిర్వహిస్తూ ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తానేటి వనిత, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బూత్‌ల వారీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక పక్క వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరుతున్నారు. పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సైకిక్కుల్లా పనిచేస్తున్నారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ప్రచారం నిర్వహిస్తున్నారు.

విజయంపై ధీమా

నియోజకవర్గంలో ఫ్యాన్ గాలి జోరుందుకోవడంతో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ఎమ్మెల్యేగా తానేటి వనిత, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వనితకు మద్దతుగా భర్త డాక్టర్ తానేటి శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తుండగా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌కు మద్దతుగా సతీమణి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మండల కన్వీనర్లు, మహిళా కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రచారం చేస్తున్నారు. దేవరపల్లిలో ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆధ్వర్యంలో మొదటి విడత ప్రచారం ముగించుకుని రెండో విడత కూడా మొదలపెట్టేకారు. పల్లంట్లలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, త్యాజంపూడిలో మండల సచివాలయ కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, చిన్నాయగూడెంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ గడా రాంబాబు, యాదవోలులో జిల్లా అధికార ప్రతినిధి ఆరేటి సూర్యనారాయణ, యర్నగూడెంలో రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, సర్పంచ్ బొంతా భరత్‌బాబు, దుద్దుకూరులో నిమ్మగడ్డ కృష్ణ, పాపోలు రెడ్డిబాబు, బందపురంలో సుంకర రాంబాబు, గంగరాజు ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా జరుగుతోంది.

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత అభ్యర్థన
గ్రామాల్లో ఇంటింటా ప్రచారం



జాజులకుంటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి తానేటి వనిత



మలసానికుంటలో మంత్రి తానేటి వనితకు హారతి పడుతున్న మహిళలు

దేవరపల్లి: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గం అభ్యర్థి తానేటి వనిత ఓటర్లను కోరారు. ద్వారకా తిరుమల మండలం జాజులపాలెం, మలసానికుంట, రాజుపాలెం, తిరుమలంపాలెం గ్రామాల్లో బుధవారం రాత్రి మంత్రి తానేటి వనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జాజులకుంట, మలసానికుంటలో మహిళలు మంత్రి వనితను కలిసి సంఘీభావం తెలిపారు. మలసానికుంటలో పలువురు యువతులు మంత్రి వనితకు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలన్నారు. మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించాలని, ఎల్లప్పుడూ మీ అందరికి అందుబాటులో ఉంటానని ఆమె తెలిపారు. గత ఐదేళ్లుగా జగనన్న ప్రభుత్వంలో అందుకున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేయడంతో పాటు అన్నివర్గాల ప్రజలను ఆదుకున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహినీ, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసుబాబు, జెడ్పీటీసీ సభ్యుడు చిగురుపల్లి శామ్యూలు, జాజులకుంట సర్పంచ్ బత్తుల బేబి, తిరుమలంపాలెం సర్పంచ్ పల్లి నిర్మల, పార్టీ నాయకులు బొండాడ వెంకన్నబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచిని చూసి జగనన్నను ఆశీర్వదించండి

సూరయ్యపేటలో ఇంటింటా ప్రచారం



సూరయ్య పేటలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

తాళ్లపూడి: ఈ ఐదేళ్లలో ప్రతీ ఇంటికి చేసిన మంచిని చూసి జగనన్నకు ఓటు వేసి మరొక్క సారీ సీఎంగా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని అన్నదేవరపేట పరిధిలోని సూరయ్యపేటలో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకం అయ్యి ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయడానికి రెండు ఓట్లు కూడా ఫ్యాన్ కు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసిన దమ్మున్న నాయకుడన్నారు. నవరత్నాలు ప్లస్‌తో పేదలకు మరింత మేలు జరుగుతుందని తలారి అన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్‌పోశిన శ్రీలేఖ, సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయులు, రాష్ట్ర సెల్ కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, నాయకులు పి నాని, నూతంగి సురేష్, రసూల్, గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడండి



25వవార్డులో ఎన్నికల ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, పార్టీ శ్రేణులు

నిడదవోలు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాసనాయుడిని గెలిపించడం వలన నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో 25వవార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింకిటి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఆయన అభ్యర్థించారు. ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు, పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సీఎం జగన్ మళ్ళీ పాలన కొనసాగిస్తే అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అదే కూటమికి ఓటు వేస్తే రాష్ట్రం పదేళ్లు వెనక్కు వెళుతుందన్నారు. ఈనెల 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నిడదవోలు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న జి.శ్రీనివాసనాయుడు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ల విజయానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ వస్తేనే పథకాలు అమలు

నిడదవోలు రూరల్: వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు ఇంటికి వస్తాయని వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. మండలంలోని తిమ్మరాజుపాలెం, కంసాలిపాలెం, తాడిమళ్ల, సమిశ్రగూడెం, అట్లపాడు, సింగవరం గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడికి మద్దతుగా పార్టీ శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండపల్లి శ్రీనివాస్, ముప్పిడి చంద్రశేఖర్, ఎంపీటీసీ సభ్యులు మలిశెట్టి వీరప్రసాద్, కొప్పుల నాగేశ్వరరావు, పడాల రంగారావు, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు తిరుమళ్ల దుర్గారావు, మానుకొండ చంద్రబాబు, ఉప్పాటి వెంకటేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మంత్రి వనితపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

వైఎస్సార్ సీపీ మండల కమిటీ డిమాండ్



దేవరపల్లిలో విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైఎస్సార్ సీపీ నాయకులు

దేవరపల్లి: రాష్ట్ర హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత, పార్టీ నాయకులపై మంగళవారం రాత్రి నల్లజర్లలో టీడీపీ నాయకులు పాల్పడిన దాడిని దేవరపల్లి మండల వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. బుధవారం దేవరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, పలువురు నాయకులు మాట్లాడారు. వైఎస్సార్ సీపీకి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక, నాలుగు రోజుల్లో వస్తున్న ఎన్నికల్లో ఓటమి భయాన్ని తట్టుకోలేక టీడీపీ నాయకులు దాడులకు తెగబడుతున్నారని ఎంపీపీ కేవీకే దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర హోం మంత్రిగా ఉన్న దళిత మహిళపై టీడీపీ నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా దాడి చేయడం దారుణమని ఆయన అన్నారు. మహిళలకు టీడీపీ ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. సెక్యూరిటీ సిబ్బంది మంత్రి వనితకు రక్షణగా ఉండకపోతే పరిస్థితి ఏలా ఉండేదో ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. టీడీపీ నాయకులు రౌడీ రాజకీయాలకు పాల్పడుతూ వైఎస్సార్ సీపీ నార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకట్రాజు, మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు దాడిలో పాల్గొనడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కార్యకర్తలు ఉద్రేకానికి లోనైతే పార్టీ నాయకులు నియంత్రించాల్సి ఉందని, కాని స్వయాన అభ్యర్థి వెంకట్రాజు దాడి చేయడం ప్రజాస్వామ్యం ఎటువైపు పోతుందని ఆయన ప్రశ్నించారు. మంత్రిపై జరిగిన దాడిని వైఎస్సార్ సీపీ నాయకులు ముక్తకంఠంతో ఖండిస్తున్నట్టు ఆయన చెప్పారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ మాట్లాడుతూ ప్రశాంతంగా ఉండే గోదావరి జిల్లాల్లో టీడీపీ నాయకులు అల్లర్లు తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి వినత భోజనం చేస్తున్న సమయంలో పార్టీ నాయకులు వెల్లంకి సుబ్రహమణ్యం ఇంటిపై దాడి చేసి ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చినట్టు ఆయన తెలిపారు. ఇటువంటి దాడులకు భయపడేదిలేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, గుత్తికొండ అచ్యుతారావు, మండల కమిటీ ఉపాధ్యక్షుడు కామిశెట్టి దుర్గారావు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు కరుటూరి నిత్యానందం, పీర్టీ నాయకులు కడిమి రాజు, పచ్చా రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు. మంత్రి వనితపై టీడీపీ నాయకులు దాడిని రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్ తీవ్రంగా ఖండించారు.

మళ్లీ వైఎస్సార్ సీపీదే అధికారం

తాళ్లపూడి: ప్రజలందరూ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్నే కోరుకుంటున్నారని, వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధిస్తుందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ పేర్కొన్నారు. పెద్దేవంలో ఆయన ఇంటి వద్ద నాయకులతో సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావుకు మండలంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు.

ప్రజలంతా ఎంతో ఉత్సాహంతో రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తలారిని, ఎంపీ డాక్టర్ గూడూరిని గెలిపించాలన్నారు. ఈ ఐదేళ్లలో జగన్ చేసిన మేలు ప్రజలకు గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతా వెంకట స్వామి, మండల ప్రచార కార్యదర్శి నామా ప్రకాశం, వార్డు సభ్యుడు యాండపల్లి లక్ష్మణ్, చేమకూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిపై దాడి హేయమైన చర్య



గోపాలపురంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ

గోపాలపురం: రాష్ట్ర హోం మంత్రి గోపాలపురం అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత,పార్టీనాయకులపై దాడిచేయడం హేయమైన చర్య అని గోపాలపురం మండలం వైఎస్సార్ సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు ఓటమి ఖాయమని తెలిపి మాజీ జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు ప్రోత్సాహంతోనే మంత్రి వనిత, వైఎస్సార్ నాయకులపైనా దాడులకు దిగుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులను తీవ్రంగా ఖడించాలని దళిత నాయకులు గెల్లా వెంకటశ్రీను, పెంటపాటి రమేష్, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూసం రామమోహన్‌రెడ్డి, వెలగా శ్రీరామమూర్తి, వింత ప్రసాద్‌రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి,కాకులపాటి శ్రీను, మురళీ మండల నాయకులు పాల్గొన్నారు.

పేదల లబ్ధిని అడ్డుకున్న చంద్రబాబు

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ధ్వజం
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయించడంతో పథకాల లబ్ధి నిలిపివేత



కొవ్వూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి భయంతో చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని పేదలకు అందకుండా అడ్డుకుంటున్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు ఆరోపించారు. పట్టణంలో క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వలంటీర్‌ల ద్వారా ఇంటింటికీ వెళ్లి అందిస్తున్న పింఛను కారణంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని గమనించి ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని అడ్డంకులు సృష్టించారన్నారు. తన మనుషుల ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయించి పింఛన్ల పంపిణీని నిలివేసి వృద్ధుల చావుకు కారణమయ్యారన్నారు. చంద్రబాబు కక్షపూరితమైన ఆలోచనలు కారణంగా డ్వాక్రా మహిళలకు విడతల వారీగా ఆసరా, రైతు భరోసా, చేయూత, ఈబీసీ నేస్తం ఆగిపోయిందన్నారు. పేదలకు మేలు చేస్తుంటే చంద్రబాబు చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గంధం శేష సాయి, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, నాయకులు వరిగేటి సుధాకర్, బావన రాజేష్(బెన్ని), చొప్పా అప్పల నాయుడు, గుబతాల సురేష్, కొడమంచిలి విజయ్‌కుమార్, గాడి విజయ్ రాజ్‌కుమార్, అయినాల మురళీ, పాకా అనిల్, గోశాల శ్రీనివాసరావు, గంగాధర నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం..

జగనన్న రుణం తీర్చుకుందాం

గ్రామాలలో ఇంటింటా ప్రచారం



అనంతపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు నాయకులు

నల్లజర్ల: ప్రజలంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి గడప వద్దకే పాలన తీసుకువచ్చిన జగనన్న రుణం తీర్చుకుందామని అనంతపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉంటేనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని వివరించారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక ఆయన తీరును వివరించారు. జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి పేదల కుటుంబాలలో వెలుగులు నింపారన్నారు. ఈఎన్నికల్లోను జగనన్న వెంటే మనందరం ఉందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జాజుల దుర్గారావు, ఉపసర్పంచ్ కలం సత్యనారాయణ, ఎంపీటీసీ యడ్లపల్లి మార్త, బంక అప్పారావు, బళ్లనాని, ప్రత్తి మురళీకృష్ణ, యడ్లపల్లి మంగరాజు, ఆరెళ్ళలక్ష్మి, యజ్జవరపు లక్ష్మి, గంగాధరరావు, మల్లికార్జున రావు, మద్దిరెడ్డి రాజారావు, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కలిశెట్టి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేయండి

అధికారులకు కలెక్టర్ మాధవీలత ఆదేశం



పట్టణంలో అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న కలెక్టర్ మాధవీలత

కొవ్వూరు/నిడదవోలు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 13న పోలింగ్‌కి ఏవిధమైన ఇబ్బందుల్లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత ఆదేశించారు. బుధవారం కొవ్వూరు సంస్కృత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు అత్యంత కీలకమని, అధికారులంతా కచ్చితత్వం, జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. గోపాలపురంలో బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల, నిడదవోలులో మోడ్రన్ రూఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లను, ఏర్పాట్లు ఆమె పరిశీలించినట్టు తెలిపారు. పోలింగ్ ముందు రోజు ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పోలింగ్ సిబ్బంది, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు రూట్ ప్రకారం పోలింగ్ సామగ్రి సరఫరా చేయిస్తామన్నారు. ఎన్నికల మార్గదర్శకాలు, సూచనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించామన్నారు. రూట్ మ్యాప్‌లను కలెక్టర్ పరిశీలించారు. మే 12న ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద టెంట్లు, టేబుల్స్, కుర్చీలు, తాగునీటి వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోలింగ్‌కి ముందురోజు సాయంత్రానికి ఎన్నికల సామగ్రి అంతా పోలింగ్ కేంద్రాలను చేరాలని ఆదేశించారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలను రాజానగరం సమీపంలోని వెలుగుబంద నన్నయ్య యునివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించనున్నట్టు తెలిపారు. ఈవీఎం తరలింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సిబ్బందికి వివరించారు. రిటర్నింగ్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, గోపాలపురం ఆర్వో కెఎల్ శివజ్యోతి, నిడదవోలు ఆర్వో ఆర్‌వీ రమణనాయక్‌లు ఆమె వెంట ఉన్నారు.

ఈ నాలుగు రోజులు అత్యంత కీలకం

గోపాలపురం: రానున్న నాలుగు రోజులు అత్యంత కీలకమని. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం నిర్వహించిన పోస్టల్ బ్యాలట్ ఓటింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ఏర్పాట్లలో కచ్చితత్వం, జవాబుదారీ తనం ఉండాలని అధికారులకు సూచించారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఇతరులు తమ రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతులు పొంది ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించి జిల్లా ఎన్నికల సంఘానికి సహకరించాలని అభ్యర్థులకు సూచించారు.కలెక్టర్ వెంట గోపాలపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి, తహసీల్దార్ డి.వనజాక్షి ఇతర అధికారులు పాల్గొన్నారు.